జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 29-4-2025
పేజీలు : 4

## చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ

- విజయవంతం చేసినవారికి కృతజ్ఞతలు
- రామగుండం కార్పొరేషన్ లో గులాబీ జెండా ఎగురవేస్తాం
- బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి

3 లో..





- సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగులకు చెల్లించాని పారితోషికం
- ఎన్యూమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల శ్రమ దోపిడీ
- దరఖాస్తు కి 30రూపాయలతో డేటా ఎంట్రీ
- ఇప్పటికైనా పారితోషకం వెంటనే చెల్లించాలి

## పని చేపించుకున్నారు... పారితోషకం ఎక్కడ?

**జమ్మికుంట, ఏప్రిల్27(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్నపటికి సర్వేలో పాల్గొన్న వారికి పారితోషకం ఇప్పటికీ చెల్లించకపోవడంతో తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇల్లందకుంట,జమ్మికుంట మండలాల తో పాటు అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.. ప్రభుత్వ ఉపాధ్యాయులు,కాంట్రాస్టు ఉద్యోగులు, అంగన్వాడి టీచర్లు, ప్రైవేటు కంప్యూటర్ ఆపరేటర్లు ఎంతో ఇష్టపడి హర్షితలు శ్రమించి తిరిగి సర్వే పూర్తి చేసినప్పటికీ కి రావలసిన పారితోషకం చెల్లించడంలో ప్రభత్వం పూర్తిగా విఫలమైడం పై విమర్షలు వెల్లువెత్తుతున్నాయి...గత సంవత్సరం నవంబర్ నెలలో సమగ్ర సర్వే నిర్వహించగా సంబంధిత మండలాలలో ప్రైవేట్ వ్యక్తుల ద్వారా డాటా ఎంట్రీ చేపించిన ప్పటికీ ఆరు నెలలు గడుస్తున్న వారికి పారితోషకం మాత్రం చెల్లించలేదని డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సమగ్ర సర్వే దరఖాస్తులు 8 పేజీలను కంప్యూటర్ ద్వారా డాటా ఎంట్రీ చేస్తే ఒక దరఖాస్తుకు 30 రూపాయల చొప్పున చెల్లిస్తామని స్థానిక ఎంపీడీవోలు టార్గెట్ పెట్టి మరి పనులు చేపించుకొని తీరా డబ్బులు అడిగితే ప్రభుత్వ ఇంకా తమకు చెల్లించలేదని రాగానే మీ అకౌంట్లోకి ట్రాన్ఫర్ చేస్తామని వారు సమాధానం తెలుపుతున్నారు.

4 లో..

## పట్టపగలే వ్యక్తి దారుణ హత్య



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 28:** పట్టపగలే.. అదీ అంతా చూస్తుండగానే పెద్దపల్లిలో దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి మరో వ్యక్తిని కిరాత కంగా పొడిచి చంపడంతో స్థానికులు భయంతో పరు గులు తీశారు. సోమవారం వ్యవసాయ మార్కెట్లో చోటు చేసుకున్న ఘటన వివరాల్లోకి వెళ్తే..పెద్దపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన పొలం కుమార్ అనే యువకుడు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో దారుణ హత్యకు గురయ్యాడు.

4 లో..



## కరీంనగర్ బస్టాండ్‌లో పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం...

4 లో..

# మేడే ను పోరాట దీక్ష దినంగా నిర్వహించాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

**గోదావరిఖని , ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**
ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న మేడే నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ విజ్ఞప్తి చేశారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని సిఐటియు కార్యాలయంలో కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 18 గంటలు పని చేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ రోజుకు 8 గంటల పని దినం కోసం,1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో హె మార్కెట్ వద్ద సమ్మెలో భాగంగా ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులపై అక్కడి ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం కాల్పులు జరపడంతో అనేక మంది కార్మిక నాయకులు అమరుల య్యారని,ఆ రక్తం మడుగులో తడిసిన కార్మికుని అంగిని పైకి ఎగరేయడంతో అదే ఎర్రజెండా గా ఆవిర్భవించిందన్నారు. అక్కడ ఎగిరిన ఎర్ర జెండా ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల,సౌకర్యాల,చట్టాల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి కష్టజీవులకు అండగా ఉందన్నారు. మేడేను ఉత్సవంగా కాకుండా పోరాట దినంగా నిర్వహించాలన్నారు. చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం జరిగిన పోరాట స్ఫూర్తితో అనేక దేశాల్లో కార్మిక వర్గం ఎర్ర జెండా అండతో తిరుగుబాటు చేసిందని, భారత్ లో కార్మిక వర్గం స్వాతంత్యానికి



ముందు,తర్వాత అనేక పోరాటాలు,సమ్మెలు,త్యాగాలు, ఉద్యమాలు నిర్వహించి 29 కార్మిక చట్టాలను సాధించింద న్నారు.మే డే రోజున ప్రతి గ్రామ వార్డు బస్తీ స్థాయిలో మేడే జెండాలు ఆవిష్కరించాలని,మండల,పట్టణ కేంద్రాల్లో ప్రదర్శనలు సభలు నిర్వహించి,చికాగో అమరుల స్ఫూర్తితో వర్గ పోరాటాలకు సన్నద్ధం కావాలని,ఎర్రజెండా ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా మేడే నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి,కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు,ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి,యం. శ్రీనివాస్, ఎం.రామాచారి,సిపెల్లి రవీందర్ పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

## - నిషేధిత గంజాయి పై ఉక్కుపాదం - గోదావరిఖని ఏసిపి మడత రమేష్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 28:**
ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపి మడత రమేష్ తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ శివారులోని రాజేందర్ నగర వద్ద ముగ్గురు వ్యక్తులు రెండు కిలోల గంజాయి తరలింపుకు సిద్ధంగా ఉన్న వారిని పక్క సమాచారం మేరకు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ దాడి చేసి పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని చింతూరు మండల కేంద్రం చెందిన సవలం మల్లేష్ జగిత్యాల జిల్లా గుడిసెలపేట చెందిన అలక సందీప్, మద్దెల హరీష్ లు ద్విచక్ర వాహనంపై రెండు కిలోల గంజాయిని ఓపెన్ ప్లాట్స్ వద్ద తరలించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పక్క సమాచారంతో ఎస్సై కొట్టే ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు కిలోల గంజాయి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. అలాగే తమ తల్లిదండ్రులు పిల్లలను గంజాయికి మత్తుకు బానిస కాకుండా చూసుకునే బాధ్యత వారి కుటుంబ సభ్యులపై ఉందని ఏసీపి రమేష్ అన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో నిషేధిత గంజాయి పై ఉక్కు పాదం మోపడం జరుగుతోందని ఎప్పటికప్పుడు బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో నిఘా పెట్టి అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం జరుగుతుందని ఏసిపి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి అమ్మితే తమకు సమాచారం ఇస్తే తమ పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏఎస్సై బాలాజీ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బేడ బుడగ జంగం జన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతియుత ర్యాలీ

**జమ్మికుంట, ఏప్రిల్28 ( ప్రజాజ్యోతి):**
పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిలో కాశ్మీర్ లో మరణించిన వారి ఆత్మశాంతించాలని జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తా వద్ద బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతియుతం



గా ర్యాలీ నిర్వహించారు.. కాశ్మీర్ లోని పహల్గం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువా ముస్లిమ్స్ అని మరి అడిగి 27 మందిని అతి దారుణంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు.. కాశ్మీరు అందాలు చూడడానికి టూరిస్టులు వివిధ దేశాల నుండి రాష్ట్రాల నుండి ఆ ప్రాంతానికి వస్తారని తెలిసి ఆ ప్రాంతంలో భద్రత ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించినందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందిగా డిమాండ్ చేశారు.. పాకిస్తాన్ కు దెబ్బ మీద దెబ్బతీసి ఇండియా పవర్ ఏంటో చూపాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా రాజకీయ పార్టీలు తమకు అధికారం కొరకు ఇండియాలో నివసిస్తున్న వారి మధ్య మత సమస్యలు సృష్టిస్తూ కుల సమస్యలు సృష్టిస్తూ పార్టీలు చేస్తున్న తీరు బాగాలేదని అన్నారు. ఇండియాలో ముస్లిం సోదరులు హిందూ సోదరులు అందరం ప్రేమ ఆప్యాయతలతో బ్రతుకుతుంటే పాకిస్తాన్ ఉగ్రవాదులు ఉరువలేక మన ఐక్యతని దెబ్బతీయడానికి మనల్ని వేరు పరచడానికి, హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించడానికి పాకిస్తాన్ చేస్తున్న కుట్రాలను తిప్పికొట్టాల్సిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వానరాశి జాన్,తూర్పాటి పోచాలు,తూర్పాటి మారయ్య,తూర్పాటి జంపయ్య,తూర్పాటి శంకర్, సమ్మయ్య, రవి,సాంబయ్య,పత్తి పాపారావు,పర్వతం కనకయ్య,పర్వతం దితరులు పాల్గొన్నారు.

# ముస్త్యాల రైతులను అరిగోశపెడుతున్న ఐకెపి సెంటర్...!

## కటింగ్ లేనిదే వడ్లు తీసుకోం...!

## మిల్లర్లకు తొత్తుగా వ్యవహరిస్తున్న వైనం...!



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఏప్రిల్ 28:**
పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోని వద్ద కొనుగోలు కేంద్రంలో రైతులను అరిగోశ పెడుతున్నారని వాపోతున్నారు. ప్రస్తుతం అని ఐకెపి సెంటర్లో వడ్లు 41 కేజీలు జోకాగా ఇప్పుడు 43 కిలోలు ఇస్తేనే వడ్లు తీసుకుంటామని కడకండిగా చెప్తున్నారు. మీ వడ్లు మంచిగా లేవు నీ వడ్లల్లో తాలు శాతం ఎక్కువ ఉన్నందున మీ వడ్లు తీసుకో అని అంటున్నారు. దానికి రైతులు ఏ గ్రేడ్ కింద పోయే వడ్లను కామన్ కింద ఇచ్చినా కూడా పట్లు మాకు వద్దు అని అంటున్నారు. దీనికి కారణం మిల్లర్లకు బయటి జిల్లా నుంచి వడ్లు వస్తున్నాయని ధీమతో మేము ఎంత కటింగ్ పెట్టినా మీరు దానికి ఒప్పందమై ఇస్తేనే తీసుకుంటాం లేకపోతే మీ సెంటర్ నుంచి వడ్లు మాకు వద్దని అంటున్నారు. ఈ సమస్య ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ రైతులకు న్యాయం చేయవలసిందిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సతీమణి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 28:**
పాలకుర్తి మండలంలోని బసంనగర్ ఎయిర్పోర్ట్ పరిధిలో ఉన్న ఐకెపి కేంద్రాన్ని సోమవారం నాడు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి మనాలి ఠాకూర్ సందర్శిం చారు. ఈ సందర్భంగా వారు ఐకెపి కేంద్రంలోని కార్యకలాపాలలో నిమగ్నమైన రైతులతో పాటు, హమాలీ కూలీలతో ఆత్మీయంగా మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ పంటలు మార్కెట్‌కు చేరే ప్రక్రియలో ఎదురయ్యే సవాళ్ళను వివరించగా, కూలీలు తమ జీవన విధానానికి సంబంధించి ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, "రైతుల పక్షాన నిలబడటం మా బాధ్యత. వారి అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం రాజ్ ఠాకూర్ స్వయంగా ప్రభుత్వ అధికారులతో చర్చిస్తారు," అని హామీ ఇచ్చారు. కూలీల హక్కులు, మౌలిక వసతుల విషయంలో సత్వర పరిష్కారాలకు కృషి చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై సీసీఎస్ పోలీసుల దాడి

**రాయికల్ :** రాయికల్ మండలం మైతాపూర్ శివారులో మరియు జగిత్యాల పట్టణ పరిధిలోని భవానీ నగర్ లో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు దాడి చేసి రెండు ఘటనల్లో 8 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17,875/- నగదు,8 మొబైల్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు.

# ముగిసిన గంగపుత్ర భీష్మ క్రికెట్ పోటీలు 2025

**హెూరా హెూరీగా సాగిన క్రికెట్ మ్యాచ్**

**-నువ్వా నేనా అన్నట్టు గా ఆడిన ఇరు జట్లు**

**ముఖ్య అతిథిగా విచ్చేసినఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**జగిత్యాలటౌన్, ఏప్రిల్ 28,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయం గ్రౌండ్లో గంగపుత్ర భీష్మ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో 10 రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ముగిశాయి. హెూరా హెూరీగా సాగిన క్రికెట్ పోటీలో ఫైనల్లో జగిత్యాల గంగపుత్ర యువజన సేవా సంఘం, కోరుట్ల జట్లు తలపడ్డాయి.ఇందులో కోరుట్ల విజేతగా నిలిచింది.విజేత జట్టుకు రూ.10వేల నగదు కప్,రన్నర్ జట్టుగా గంగపుత్ర యువజన సేవా సంఘం కు రూ.5 వేల నగదు కప్ నిర్వాహకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరు అయి గెలుపొందిన జట్టుకు మేమేంటోను ,10వేల చెక్ ను రన్నర్ జట్టుకు ఐదువేల చెక్ ను అందచేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, ఆర్ముల పవన్ సముద్రాల తిరుపతి, పల్లికొండ రవి,బట్టు రాకేష్, ప్రవీణ్, అరవింద్ కల్లూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్న కొడుకును గొడ్డును బాదినట్లు బాదిన తల్లి



**జగిత్యాల :** జగిత్యాలలో జిల్లా కేంద్రం లోని తులసినగర్లో దారుణం ప్రతిరోజూ చిన్న బాబును చితకబాదుతుండటంతో వీడియో తీసి సఖి సెంటర్లో ఫిర్యాదు చేసిన స్థానికులు బాబును సఖి సెంటర్కు తరలింపు దుబాయ్లో ఉంటున్న రమ భర్త ఆంజనేయులు.. తల్లి దాష్టీకాన్ని భరించలేక అధికారులకు స్థానికుల ఫిర్యాదు...

## పాకిస్థాన్ రాక్షస చర్యలకు నిరసనగా పెద్దపల్లి బంద్

**- సంపూర్ణ మద్దతు ప్రకటించిన బిజెపి..**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్28:**



పెహల్గాంలో 27మంది హిందువులపై జరిపిన దాడికి నిరసనగా మంగళవారం చేపట్టబోయే పెద్దపల్లి బందుకు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు పల్లె సదానందం మాట్లాడు తూ, ముస్లీం ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యకు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన పాకిస్తానును ఉద్దేశించి హెచ్చరించారు. మంగళవారం జరిగే బందులో తమ శ్రేణులు పాల్గొంటాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు పర్శసమయ్య, మౌటమ్ నర్సింగం, మొర మనోహర్, శివంగారి సతీష్, మంథని కృష్ణ, మొలుగూరి రాజవీర్, సంతోష్, నితీష్, తివారి, బండ కరుణాకర్ పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు

## మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**జగిత్యాల ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**

జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ. నిన్న జరిగిన రజతోత్సవ సభ ఒక మహా కుంభమేళను తలపించిందని అని అన్నారు. కెసిఆర్ గారి సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కెసిఆర్ గారి అభిమానులు సబ్బండ వర్గాలు కుటుంబ సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కెసిఆర్ గారి ఒక్క పిలుపుతో సబ్బండ వర్గాలు జగిత్యాల నియోజకవర్గం నుండి మరియు తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు అని అన్నారు. నిన్న జరిగిన సభను చూసి కాంగ్రెస్ నాయకులకు, మంత్రులకు మతి పోయి గాలి మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ గారికి తెలిసింది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఒకటైనని అన్నారు.10 సంవత్సరాలు తెలంగాణను పాలించి తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ గారు ఇప్పుడు తెలంగాణ ప్రజలు రాబందుల చేతిలో పెట్టింద్రు అని అన్నారు రైతు బంధు రైతు బీమా రుణమాఫీ వంటి పథకాలు కేసీఆర్ గారి చేతితో రైతులకు అన్నం పెడితే ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పథకాలు అమలు చేయకుండా వారి నోట్లో మట్టి కొడుతుందని ఓట్ల కోసం మాత్రమే రైతులు కావాలి రైతుల బాగోగులు పట్టించుకోని ఈ ప్రభుత్వం ప్రజల యొక్క బాధలు చూసి కేసీఆర్ గారు దుఃఖిస్తూ మాట్లాడిన మాటలు చాలా బాధాకరం. ఆగమైతున్న తెలంగాణను చూసి గుండెలు తరుక్కుపోయే విధంగా కేసిఆర్ గారి బాధ వర్ణాన్నితం కానీ ఈరోజు ప్రజల కోసం మళ్ళీ బయలుదేరుతానాని కొండంత భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ఇచ్చిన 420 మోసపూరిత హామీలను నెరవేరుస్తారని 15 నెలల వరకు కూడా కేసీఆర్ గారు వారికి సమయం ఇచ్చి వారి హుందాతనాన్ని చాటుకున్నారని అన్నారు కెసిఆర్ గారికి తెలిసింది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే అని అన్నారు.జలదృశ్యంలో కెసిఆర్ ఒక్కడిగా మొదలై ఇప్పుడు 25 వసంతాలలోకి అడుగు పెడుతున్న సందర్భంగా నిన్న జరిగిన సభలో ఉద్యమ జ్ఞాపకాలు కెసిఆర్ గారు గుర్తు చేశారు అని అన్నారు. నిన్నటి కేసిఆర్ గారి సభతో తెలంగాణ ప్రజల ఆత్మవిశ్వాసాన్ని మరియు కార్యకర్తలకు గుండె ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడే విధంగా నిన్న జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఉందని అన్నారు. కెసిఆర్ గారు చెప్పిన మాటలు మా పార్టీ నాయకులకు కూడా కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. బి ఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. జగిత్యాల నియోజకవర్గం లో కవితక్క గారి నాయకత్వంలో, జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ %ూ% రమణ మాజీమంత్రి రాజేశం గౌడ్ మరియు మా పట్టణ మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అందరం కలిసి జగిత్యాల నియోజకవర్గం లోని ప్రజలకు ఏ ఆపద ఉన్న ఏ సమస్య ఉన్న వారికి మేమందరం అండగా ఉంటామని తెలియజేశారు. మరోసారి నిన్నటి రజోత్సవ సభని విజయవంతం చేసిన కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు పేరుపేరునా చేతులెత్తి నమస్కరిస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ మాట్లాడుతూ నిన్న ఎలుకతుర్తి లో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం అయిందని, విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ గారే శ్రీరామరక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ జగిత్యాల రూరల్ అర్బన్ రాయికల్ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ అనిల్ మల్లేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు రాయికల్ కోఆర్డినేటర్ శ్రీధర్ పట్టణ ఉపాధ్యక్షులు వొళ్ళేం మల్లేశం నాయకులు శీలం ప్రవీణ్ గంగారెడ్డి రిజ్వాన్ యూత్ నాయకులు ప్రతాప్ ప్రణయ్ మనోజ్ వర్షిత్ బి ఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ

**విజయవంతం చేసినవారికి కృతజ్ఞతలు**

**రామగుండం కార్పొరేషన్ లో గులాబీ జెండా ఎగురవేస్తాం**

**బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి**



**గోదావరిఖని , ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కుంభమేళ తరహాలో జరిగిందని,చరిత్రలో నిలిచిపోయేలా ఉందని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా కోరుకంటి చందర్ తెలిపారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ వెంట ఉన్నారని ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్చవ సభ నిరూపించిందన్నారు.రామగుండం నియోజకవర్గం ఒక ఉద్యమాల పురిటిగడ్డగా పేరొందిందని,ఉద్యమ సమయంలో ఏ పిలుపిచ్చినా ప్రభంజనంలా తరలేవారని,రజతోత్చవ సభకు 5వేల మంది జనం ఈ ప్రాంతం నుండి తరలివెళ్ళి విజయవంతం చేశారని,వారిని సభకు తరలించడంలో కష్టించిన గులాబీ సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందన్నారు.రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పుచేసామన్న భావనలో రాష్ట్ర ప్రజానీకం ఉందని, మళ్ళీ కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. విలేఖరుల ఈ సమావేశం లో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,గోపు ఐలయ్య యాదవ్,కుమ్మరి శ్రీనివాస్,పాముకుంట్ల భాస్కర్,కల్వచర్ల కృష్ణవేణి,బోడ్డు రవీందర్ ముద్దసాని సంధ్యారెడ్డి,నీరటి శ్రీనివాస్,ఎన్.మారుతి,అచ్చే వేణు,మెతుకు దేవరాజు,నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్,బుర్ర వెంకన్న,ఆవునూరి వెంకటేష్,కర్రీ ఓదేలు పాల్గొన్నారు.

